


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




## ఆదిలాబాద్

## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్



### క్యాతనపల్లి మున్సిపాలిటీలో రెండవ రోజు

# హై డ్రామా



- సజావుగా కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం
- చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదాకు అధికార పార్టీ మొగ్గు
- శాంతి భద్రతల కొరకు 700 మంది పోలీసు సిబ్బంది


06


మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీలో రెండవ రోజు కూడా అధికార కాంగ్రెస్ పార్టీ హై డ్రామా కొనసాగింది. ఉదయం చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బాల్క సుమన్ నివాసం నుండి అసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి, బీఆర్ఎస్, సిపిఐ పార్టీలకు చెందిన 14 మంది కౌన్సిలర్లను మూడు వాహనాలలో పురపాలక కార్యాలయానికి తీసుకువస్తుండగా బెల్లంపల్లి ఏసిపి విజయ్ కుమార్ అడ్డగించారు. బలవంతంగా కొంతమందిని మీరు అదుపులో ఉంచుకున్నట్లు తమకు ఫిర్యాదు వచ్చిందని ఆయన మాజీ ఎమ్మెల్యే సుమన్ ను ప్రశ్నించగా మీరే సభ్యులను అడగండని సమాధానం ఇచ్చారు. కాగా ఆ వాహనంలో ఉన్న సభ్యులు తమను ఎవరు బలవంత పెట్టలేదని అలాగే ఎవరిని కిడ్నాప్ కూడా చేయలేదని పోలీసులకు నేరుగా కౌన్సిలర్ సభ్యులు తెలిపారు. దీంతో పోలీసులు క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్లేందుకు రోడ్డుపైన వేసిన బారికెట్లను తొలగించారు.

### లాటీలు ఘులిపించిన పోలీసులు

క్యాతనపల్లి మున్సిపాలిటీలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితిని అదుపు చేసేందుకు తప్పనిసరి పరిస్థితులలో పోలీసులు లాఠీలు ఘులిపించారు. ముందుగా చెన్నూరు ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద, తన కుమారుడు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లు పురపాలక కార్యాలయానికి వెలుతున్న వాహనాన్ని బీఆర్ఎస్ నేతలు అడ్డుకున్నారు. కొంతమంది పోలీసులపై, మంత్రి కారుపై రాళ్లూరువ్వరు. కాగా ఈ దాడిలో మంత్రి కారు అద్దాలు పగిలాయి. అలాగే ఈ రాళ్ల దాడిలో ఒక పోలీస్ కానిస్టేబుల్ కు మరో కాంగ్రెస్ కార్యకర్తకు గాయాలయ్యాయి. పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు లాఠీ చార్జి చేశారు. దీనితో ఒక్కసారిగా ఆ ప్రాంగణమంతా రాళ్లు, లాఠీలు, దుమ్ముతో హోరెత్తింది.

మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి



### మతతత్వ బిజెపికి

# షాక్ ఇచ్చాం

అదిలాబాద్ మున్సిపాలిటీని కైవసం చేసుకున్నాం
డిసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్
ఆదిలాబాద్ పట్టణంలో కాం గ్రెస్ పార్టీ సంబురాలు
మున్సిపల్ చైర్ పర్సన్ బం డారి అనూష
- సతీష్ విజ యోత్సవ ర్యాలీ
పెద్ద సంఖ్యలో హాజరైన పార్టీ శ్రేణులు


07


# నిర్మల్ బల్దియాలో అక్రమాల కు ఇక చెక్

- నిర్మల్ బల్దియాలో అక్రమాల కు ఇక చెక్ జరిగేనా....
- కొత్త పాలక వర్గంపై నిర్మల్ వాసుల ఆశలు
- గృహ నిర్మాణాల పేరుతో వ్యా పార సముదాయాల నిర్మాణం
- ఫిర్యాదులు చేసిన పట్టించుకో ని బల్దియా అధికారులు
- కనీసం ఇక కొత్త పాలకవర్గం అక్రమాలకు చెక్ పెడుతుంద న్న ఆశలు




11

# ర్యాష్‌తో కూడిన జ్వరాలపై అప్రమత్తత అవసరం

**మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత**



మంచిర్యాల, 17, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి): మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత మంగళవారం మంచిర్యాల పురపాలక పరిధిలోని ఎన్టీఆర్ నగర్, రాంనగర్ ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను పరిశీలించి అందుతున్న వైద్య సేవలపై సమీక్ష ను నిర్వహించారు. ఋగత వారం రోజులుగా ఎన్టీఆర్ నగర్ పరిధిలో చిన్నపిల్లల్లో ర్యాష్‌తో కూడిన జ్వరపు కేసులు ఎక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో, పాత మంచిర్యాల అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆరోగ్య కార్యకర్తలు 140 ఇండ్లను సందర్శించి కుటుంబాలకు అవసరమైన వైద్య సూచనలు అందించి, అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించారు. ఈ వ్యాధి సాధారణంగా చలికాలం చివరలో, ఎండాకాలం ప్రారంభంలో ఎక్కువగా ప్రబలుతుందని, తుంపర్లు మరియు ముక్కు-నోటి ద్రావకాల ద్వారా వ్యాపిస్తుందని పేర్కొన్నారు. జ్వరం వచ్చిన పిల్లలను ప్రభుత్వ ఆసుపత్రుల్లో చూపించాలని, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సర్వే చేసి వివరాలు సేకరించాలని ఆదేశించారు. ర్యాష్‌తో కూడిన జ్వరానికి భయపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మాతా,శిశు సంరక్షణ కేంద్రంలో చిన్నపిల్లల కోసం ప్రత్యేక వైద్య నిపుణులతో సేవలు అందిస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. వాతావరణ మార్పుల కారణంగా దగ్గు, సర్ది, జ్వరం, చేతులు,కాళ్ల నొప్పులు, మలేరియా, డెంగ్యూ వంటి కీటకజనిత వ్యాధులు వచ్చే అవకాశమున్నందున వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వేడి ఆహారం మరియు శుద్ధి చేసిన తాగునీరు వినియోగించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్టీఆర్ నగర్‌లో ప్రజలతో ముఖాముఖి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ స్నేహిత, సిహెచ్ఓలు దీక్షిత వెంకటేశ్వర్లు, డిపిహెచ్ఎన్ ఆర్.ఎస్. పద్మ, మాతా ఆరోగ్య కార్యకర్తలు పద్మ, దివ్య, అంజలి, గౌతమి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, ఇతర ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో బోయినపల్లి విద్యార్థి ప్రతిభ

**యాభై మీటర్ల పరుగు పోటీలో మొదటి, మూడో స్థానము**

మంచిర్యాల, 17, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): మంచిర్యాల జిల్లా బోయినపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఖఎస్.కె. ముజాహిద్ రాష్ట్రస్థాయి విభాగపు ఆటల పోటీలకు అర్హత సాధించి యాభై మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. అదేవిధంగా 17 సంవత్సరాల లోపు విభాగంలో నిర్వహించిన యాభై మీటర్ల పరుగు పోటీలో మంచిర్యాల జిల్లా విద్యార్థి ముజాకిర్ మూడో స్థానాన్ని సాధించి పతకం గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి పద్మావతి , మండల యువజన క్రీడల అధికారి, ప్రధానోపాధ్యాయులు విజయ కాంత్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పాఠశాల విద్యాశాఖ గౌరవనీయ సంచాలకులు డాక్టర్ నవీన్ నికోలస్ చేతుల మీదుగా విద్యార్థి పతకాన్ని స్వీకరించాడు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, క్రీడా గురువులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# వృద్ధుల్లో ఆత్మవిశ్వాసం, గౌరవం పెంపే లక్ష్యం



మంచిర్యాలలో సన్ సైన్ డే కేర్ సెంటర్‌లో "తాతయ్య ప్రేమ" లఘుచిత్రం ప్రారంభం



మంచిర్యాల, 17 ఫిబ్రవరి (ప్రజా జ్యోతి): ఋమంచిర్యాల పట్టణం గోదావరి రోడ్డులోని సన్ సైన్ డే కేర్ సెంటర్‌లో తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం " తాతయ్య ప్రేమ " అనే లఘుచిత్రం చిత్రీకరణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ప్రస్తుత సమాజంలో వృద్ధులు ఎదుర్కొంటున్న నిర్లక్ష్యం, నిరాశనిస్పృహల నేపథ్యంలో వారికి ఆత్మవిశ్వాసం, గౌరవం పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ లఘుచిత్రాన్ని రూపొందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. లతా క్రియేషన్స్, మంచిర్యాల సౌజన్యంతో రూపొందుతున్న ఈ లఘుచిత్రంలో సమాఖ్యకు చెందిన వయోవృద్ధులు కూడా స్వయంగా నటులుగా పాల్గొనడం విశేషం. వృద్ధులు తమ మనుమలు, మనుమరాళ్లతో కలిసి చిత్రీకరణలో భాగస్వాములయ్యారు. చిత్ర నిర్మాణం, దర్శకత్వ బాధ్యతలను నిర్వర్తిస్తున్న అడ్వకేట్ చకినారపు దత్తాత్రేయ ఈ సందర్భంగా చిత్ర విశేషాలను వివరించారు. చిత్రీకరణ ప్రారంభానికి ముందు కార్పొరేటర్ శ్రీమతి కార్పొరేటర్ చిందం సత్యవతి కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దర్శకనిర్మాత సకినారపు దత్తాత్రేయ మాట్లాడుతూ, వృద్ధుల పట్ల సమాజంలో ఉన్న అపోహలను తొలగించి, వృద్ధుల ప్రేమ, ఆప్యాయతలను చూపించాలనే సంకల్పంతో ఈ ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. తన ప్రయత్నానికి అందరూ సహకరించి ఆశీర్వదించాలని కోరారు. అలాగే చిత్ర నిర్మాణానికి అవకాశం కల్పించిన తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య సన్ సైన్ డే కేర్ సెంటర్, తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు సైండ్ల మొండయ్య, ప్రధాన కార్యదర్శి కే.ఎం.ఎస్. రెడ్డి, ఉపాధ్యక్షులు రిక్కుల రాజా రెడ్డి, సహాధ్యక్షులు ఆడెపు శంకరయ్య, కోశాధికారి సిహెచ్. రామయ్య, రాళ్లబండి రాజన్న తదితర సభ్యులు పాల్గొన్నారు. వృద్ధుల సమస్యలను సమాజం దృష్టికి తీసుకొస్తూ, ప్రేమఆప్యాయతల విలువను ప్రతిబింబించే ఈ ఇతివృత్తాన్ని ఎన్నుకున్నందుకు దర్శకుడు సకినారపు దత్తాత్రేయను పలువురు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ చిందం సత్యవతి శ్రీనివాసు లను చిత్ర నిర్మాతదర్శకుడు చకినారపు దత్తాత్రేయ తో పాటు సమాఖ్య సభ్యులు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ లఘుచిత్రానికి వ్యాఖ్యాతగా దద్దోజుల సదాశివరావు వ్యవహరిస్తున్నారు. లతా క్రియేషన్స్ బ్యానర్‌పై చకినారపు దత్తాత్రేయ నిర్మాతగా, దర్శకుడిగా వ్యవహరిస్తూనే కీలకమైన తాతయ్య పాత్రలో నటిస్తున్నారు. ఇంకా ఈ చిత్రంలో నటులు కీర్తి మంజుల, నిర్మల, అరుణ్, మాలతి , నరేందర్ రెడ్డి, గద్దం శంకర్, గద్దం శ్రీనివాస్ (బాలనటుడు) ,ఆర్ నరేందర్ తదితరులు నటిస్తుండగా, కెమెరామెన్‌గా అరుణ్ కుమార్ చిత్ర నిర్మాణంలో పాల్గొంటున్నారు.

# మున్నూరుకాపు మేయర్, పలువురు కార్పొరేటర్లకు సన్మానం

మంచిర్యాల, 17, ఫిబ్రవరి ( ప్రజాజ్యోతి): పటేల్ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ నాయకత్వంలో, మంచిర్యాల మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు2026 లో ఘన విజయం సాధించిన మున్నూరుకాపు మేయర్ ను అలాగే పలువురు కార్పొరేటర్లను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నీరటి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రజల విశ్వాసంతో సాధించిన ఈ విజయం మున్నూరుకాపు సమాజానికి గర్వకారణమని అన్నారు. ప్రజల తీర్పుతో, పోరాటంతో సాధించిన ఈ విజయం ద్వారా మున్నూరుకాపుల స్వరం ఇప్పుడు అధికారంలోకి వచ్చిందని అన్నారు. రాబోయే కాలంలో మంచిర్యాల మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు మేయర్ తో పాటు కార్పొరేటర్లు మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.

అలాగే ఈ ఎన్నికల్లో మంచిర్యాల జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 18 శాతం స్థానాలను మున్నూరుకాపులు గెలుచుకోవడం, మంచిర్యాల కార్పొరేషన్‌లో కూడా దాదాపు 20 శాతం పైగా స్థానాలు సాధించడం శుభ పరిణామమని తెలిపారు. ఇదే విధంగా ప్రతి ఎన్నికలోనూ మున్నూరు కాపు సమాజం తన బలాన్ని చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటేల్ విద్యార్థి యువజన సంఘం నాయకులు, మున్నూరుకాపు సంఘ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని గెలుపొందిన మేయర్ కు కార్పొరేటర్లకు శుభాకాంక్షలు తెలిపారు.



# బీజేపీలో చేరిన మాజీ ఎంపీపీ, మాజీ కౌన్సిలర్ బేర సత్యనారాయణ



**మంచిర్యాల, 17,ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీపీ, మాజీ కౌన్సిలర్ బేర సత్యనారాయణ మంగళవారం బీజేపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా బేర సత్యనారాయణతో పాటు ఆయన కుమార్తె బేర మౌనిక సుమారు 20 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు అధికారికంగా బీజేపీలో చేరారు. వారికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజాసేవే లక్ష్యంగా, రాష్ట్ర అభివృద్ధి కోసం బీజేపీ విధానాలు, కార్యక్రమాలు ఆకర్షణీయంగా ఉన్నాయని ఈ సందర్భంగా నూతనంగా చేరిన నాయకులు తెలిపారు రానున్న రోజుల్లో మంచిర్యాల ప్రాంతంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు.

# పొనకల్ రైతువేదికలో వార్డు సభ్యులకు శిక్షణా కార్యక్రమం



**జన్నారం,ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి)** జన్నారం మండల కేంద్రంలోని పొనకల్ రైతు వేదికలో 29 గ్రామపంచాయతీ లకు చెందిన వార్డు సభ్యులకు మూడు దశల్లో ఐదు రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ఎంపీడీఓ ఉమర్ షరీఫ్ ,సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఉమర్ షరీఫ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి లో వార్డు సభ్యుల పాత్ర కీలకమని అన్నారు. వార్డు సభ్యులు గ్రామ అభివృద్ధి పనుల పర్యవేక్షణ, గ్రామ సభలో పాల్గొనడం, ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముఖ్య పాత్ర పోషిస్తారని తెలిపారు. శిక్షణ ద్వారా వార్డు సభ్యులకు బాధ్యతలు, అధికారులు, పరిపాలనా విధానం, పారదర్శక పాలనపై అవగాహన కలుగుతుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలను వార్డు సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో జలెందర్, పంచాయతీ కార్యదర్శి రాహుల్ గుప్తా,వార్డు సభ్యులు పాల్గొన్నారు

# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ

**మంచిర్యాల, 17, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ) :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మంగళవారం పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అక్కూరి సుబ్బన్న , సెక్రటరీ మెరుగు పవన్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి , కార్పొరేటర్లు గుమ్మడి శ్రీనివాస్, అబ్దుల్ సత్తార్, నాయకురాలు అత్తి సరోజు,, మాజీ కౌన్సిలర్లు గరిగంటి సరోజ , వంగ తిరుపతి, ఎం.డి. హైమద్ పాల్గొన్నారు.



# పొనకల్ రైతువేదికలో వార్డు సభ్యులకు శిక్షణా కార్యక్రమం



**జన్నారం,ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి):** జన్నారం మండల కేంద్రంలోని పొనకల్ రైతు వేదికలో 29 గ్రామపంచాయతీ లకు చెందిన వార్డు సభ్యులకు మూడు దశల్లో ఐదు రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ఎంపీడీఓ ఉమర్ షరీఫ్ ,సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఉమర్ షరీఫ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి లో వార్డు సభ్యుల పాత్ర కీలకమని అన్నారు. వార్డు సభ్యులు గ్రామ అభివృద్ధి పనుల పర్యవేక్షణ, గ్రామ సభలో పాల్గొనడం, ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముఖ్య పాత్ర పోషిస్తారని తెలిపారు. శిక్షణ ద్వారా వార్డు సభ్యులకు బాధ్యతలు, అధికారులు, పరిపాలనా విధానం, పారదర్శక పాలనపై అవగాహన కలుగుతుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలను వార్డు సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో జలెందర్, పంచాయతీ కార్యదర్శి రాహుల్ గుప్తా,వార్డు సభ్యులు పాల్గొన్నారు



# ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలి.

**జన్నారం,ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి):** పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మానసిక ఒత్తిడి కి గురికాకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ అన్నారు. జన్నారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మరియు గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షలకు వెళ్లే ముందు ఎలాంటి ఆందోళన కు గురికావద్దని, సానుకూల దృక్పథంతో పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షల సమయంలో సరైన నిద్ర, మంచి ఆహారం, యోగా, మెడిటేషన్ వంటివి పాటించినప్పుడు మానసిక ఒత్తిడిని నివారించవచ్చని తెలియజేశారు. అనంతరం గిరిజన ఆశ్రమ పాఠశాల స్టోర్ రూమ్ మరియు భోజనశాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామన్న, గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాజం, హెల్త్ సూపర్వైజర్ జంగమ్మ ,ఎం ఎల్ హెచ్ పి పల్లవి ,హెల్త్ అసిస్టెంట్లు కొల్లూరి కమలాకర్, ఎండి రషీద్ ఖాన్ ,సుభక్త తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు



**మంచిర్యాల, 17, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి) :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) పుట్టినరోజును పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తెలంగాణ సాధనలో కేసీఆర్ పాత్ర అనన్యసాధారణమని, రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని వారు అన్నారు. ఈ వేడుకల్లో పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అక్కూరి సుబ్బన్న, సెక్రటరీ మెరుగు పవన్, టిబిజికేఎస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, కార్పొరేటర్లు గుమ్మడి శ్రీనివాస్, అబ్దుల్ సత్తార్, నాయకురాలు అత్తి సరోజు, మాజీ కౌన్సిలర్లు గరిగంటి సరోజ, వంగ తిరుపతి, ఎం.డి. హైమద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, టిబిజికేఎస్ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

# వేలాల జాతరలో మూడవ రోజూ పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం



జైపూర్, ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి :మహాశివరాత్రి సందర్భంగా జైపూర్ మండలంలోని వేలాల గ్రామంలో నిర్వహిస్తున్న మల్లికార్జున స్వామి జాతర మూడవ రోజూ భక్తుల రద్దీ మధ్య కొనసాగింది. ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభమైన ఈ ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి భారీగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. జైపూర్ మండలం నుండి 17 మంది, భీమారం మండలం నుండి 8 మంది పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో సుమారు 100 మంది పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. రెండు మండలాల పరిధిలోని గ్రామపంచాయతీల నుండి దాదాపు 20 ట్రాక్టర్లను వినియోగించి చెత్తను తరలించడం, త్రాగునీటి సరఫరా వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. దేవస్థానం గుట్టపై, గ్రామంలోని ప్రధాన రహదారులపై, గోదావరి తీరం వద్ద ఎప్పటికప్పుడు శుభ్రత కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వరరావు జాతర ప్రాంగణాన్ని సందర్శించి పారిశుద్ధ్య ఏర్పాట్లను పరిశీలించారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించి పరిశుభ్ర వాతావరణం కల్పించాలని అధికారులకు సూచించారు. మండల అభివృద్ధి అధికారి సత్యనారాయణ, మండల రెవెన్యూ అధికారి వనజా రెడ్డి, ఎంపీఓ శ్రీపతి బాబురావు, వేలాల గ్రామ సర్పంచ్ దేగ స్వప్న నాగేష్ పారిశుద్ధ్య సిబ్బందిని అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కార్పొరేటర్ లు గెలిచినందుకు గని వద్ద సంబరాలు

కార్మికులు ఐఎన్టీయూసీ శ్రేణులు బాణాసంచా పేల్చి ఆనందం వ్యక్తం చేశారు



మంచిర్యాల, 17, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కార్పొరేటర్ లు గెలిచినందుకు ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు ఆధ్వర్యం లో ఆర్కే7 గనిపై మంగళవారం సంబరాలు జరిపారు .అదేవిధంగా ఇదే గని వద్ద శ్రీరాంపూర్ ఐఎన్టీయూసీ ఆధ్వర్యంగేట్ మీటింగ్ ను కూడా నిర్వహించారు . సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు ఈ సందర్భంగా తెలిపారు. ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఈ గేట్ మీటింగ్ నిర్వహించారు . ఈ కార్యక్రమం గని పిట్ కార్యదర్శి రౌతు సత్యనారాయణ నేతృత్వంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జెట్టి శంకర్రావు మాట్లాడుతూ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ సాధించడంలో కీలకంగా సహకరించిన సింగరేణి కార్మికులకు, ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి కార్పొరేషన్ పీఠాన్ని చేజిక్కించుకున్న ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కు , శ్రీమతి కొక్కిరాల సురేఖ రావు ల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు ఐఎన్టీయూసీ శ్రేణులు బాణాసంచా పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా భూపాలపల్లిలో జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లూ సింగరేణి కార్మికుల ప్రధాన డిమాండ్లపై స్పందిస్తూ పలు హామీలు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రధానంగా మెడికల్ బోర్డు సమస్యను తక్షణమే పరిష్కరించడం, కార్మికులు చెల్లిస్తున్న ఆదాయపన్నులో అలవెన్సులపై విధిస్తున్న పన్నును రద్దు చేయించడం, మారుపేర్లు, విజిలెన్స్ కోర్టు సమస్యలను వెంటనే పరిష్కరించడం, అలాగే కార్మికుల సొంత ఇంటి పథకం అమలు చేసి గృహ నిర్మాణానికి రూ.25 లక్షల వడ్డీ లేని రుణం అందించే విధంగా కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు. ఈ హామీల అమలుపై పూర్తి న్యాయం జరిగేలా జనక్ ప్రసాద్ గారి సారథ్యంలో చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఈ మేరకు రేపు అనగా 18-09-2026న హైదరాబాద్ వెళ్లి, అవసరమైతే అక్కడే కొన్ని రోజులు ఉండి, ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఆదేశాల రూపంలో సింగరేణి యాజమాన్యానికి ఉత్తర్వులుగా జారీ చేయించే వరకు ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ నాయకులు కృషి చేస్తారని జెట్టి శంకర్రావు కార్మికులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు కలవేణి శ్యామ్, గరిగ స్వామి, తిరుపతి రాజు, ఏనుగు రవీందర్ రెడ్డి, ల్యాగల శ్రీనివాస్, బొలిశెట్టి శ్రీకాంత్‌తో పాటు ఆర్కే7 గని నాయకులు పాల్గొన్నారు.

# కాగజ్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల్లోకాంగ్రెస్ గెలుపు పెంచికల్‌పేటలో నాయకుల సంబరాలులి



పెంచికల్‌పేట మండలం,ఫిబ్రవరి 17:ప్రజాజ్యోతి. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి, మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడంతో పెంచికల్పేట్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేస్తోంది. ఈ విజయానందాన్ని పురస్కరించుకుని పెంచికల్‌పేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు భారీ ఎత్తున టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు





# జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీల ఏర్పాటుకు ప్రతిపాదనలు కోరిన ప్రభుత్వం

జిల్లా కలెక్టర్ లకు ఆదేశాలు

మంచిర్యాల, 17, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): తెలంగాణ రాష్ట్రంలో జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీల (డీఎంఏసీ) ఏర్పాటుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. సమాచార & ప్రజాసంబంధాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో మీడియా అక్రెడిటేషన్ కమిటీని ఇప్పటికే ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ప్రతి జిల్లాలో జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలను పంపించాల్సిందిగా రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్ర స్థాయి మీడియా అక్రెడిటేషన్ కమిటీలో ప్రభుత్వ గుర్తింపు పొందిన జర్నలిస్టు సంఘాలు, యూనియన్ల ప్రతినిధుల పేర్లతో కూడిన ప్రతిపాదనలు పంపించాలని సూచించింది. డీఎంఏసీలో భాగంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే), తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్, తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ తదితర జర్నలిస్టు సంఘాల నుంచి ఒక్కొక్క సభ్యుడిని నియమించనున్నారు. వీటితో పాటు పెద్ద, మధ్య, చిన్న దినపత్రికల ప్రతినిధులు, ఎలక్ట్రానిక్ మీడియా, ఫోటో అలాగే వీడియో జర్నలిస్టుల ప్రతినిధులు కూడా కమిటీలో సభ్యులుగా ఉండనున్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ప్రాంతీయ మేనేజర్ లేదా డిపో మేనేజర్ స్థాయికి తక్కువ కాకుండా ఒక అధికారిని కూడా కమిటీలో సభ్యుడిగా నియమించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. జిల్లా కలెక్టర్లు జి.ఓ. నిబంధనల ప్రకారం అర్హతలను పరిశీలించి సభ్యులను నామినేట్ చేయాల్సిందిగా ప్రభుత్వం సూచించింది. ఈ కమిటీలు జిల్లాల వారీగా మీడియా ప్రతినిధులకు అక్రెడిటేషన్ మంజూరు ప్రక్రియను పర్యవేక్షించనున్నాయి. ఈ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు కూడా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ ఏర్పాటు సంబంధించి ప్రతిపాదనలు పంపించాల్సిందిగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

# చెన్నూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్న సూర్యనారాయణ

మంచిర్యాల/చెన్నూర్ , 17, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ): మంచిర్యాల జిల్లా చెన్నూర్ మున్సిపల్ ఎన్నికలలో పార్టీ ఆదేశాలను ఉల్లంఘించి పోటీ చేసిన కాంగ్రెస్ రెబల్స్‌పై జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కఠిన చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా చెన్నూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్న సూర్యనారాయణతో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు మీడియాతో మాట్లాడారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారికంగా బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులకు వ్యతిరేకంగా రెబల్స్ పోటీ చేయడం వల్ల పలువురు అభ్యర్థులు ఓటమిపాలయ్యారని వారు తెలిపారు. రెబల్స్ చర్యల కారణంగా పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు. ఈ నేపథ్యంలో మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి కాంగ్రెస్ రెబల్స్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు . సస్పెండ్ అయిన రెబల్స్ ఇకపై కాంగ్రెస్ పార్టీ చేపట్టే ఎలాంటి అధికారిక కార్యక్రమాలలోనూ పాల్గొనరాదని హెచ్చరించారు. అలాగే కార్యకర్తలు ఎవరూ కూడా రెబల్స్‌ను ప్రోత్సహించకూడదని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిని కూడా పార్టీ నుంచి సస్పెండ్ చేసి సభ్యత్వం రద్దు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలకు లోబడి ప్రతి కార్యకర్త పనిచేయాలని, పార్టీకి విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని నాయకులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

( రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**మంచిర్యాల, 17,ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బూత్ స్థాయి అధికారులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి క్షేత్రస్థాయిలో మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు తదితరులను బూత్ స్థాయి అధికారులకు సహాయకులుగా నియమించి ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సంప్రదించి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలన్నారు. బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏఈఆర్ఓలు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి ఎలాంటి



పొరపాట్లకు తావు లేకుండా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని, పెండింగ్‌లో ఉన్న ఫారం6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారికలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామని బూత్ స్థాయి అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్లు, ఎన్నికల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లిలో ప్రజాస్వామ్యం ఉన్నట్టా లేనట్టా?



**పోలీసుల నిర్బంధంలో క్యాతనపల్లి రెండో రోజు వాయిదా పడ్డ చైర్మన్ ప్రమాణ స్వీకారం**

**ఉద్రిక్తతతో మెజార్టీ ఫోరం ఉన్నా జరగని ప్రమాణ స్వీకారం**

**బిఆర్ఎస్ కౌన్సిలర్ల ఆందోళన**

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి:** క్యాతనపల్లి మున్సిపాలిటీలో రాజకీయ ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. మున్సిపల్ చైర్మన్ ప్రమాణ స్వీకారం వరుసగా రెండో రోజూ వాయిదా పడటంతో ప్రజాస్వామ్యంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మెజార్టీ ఫోరం తమవద్దే ఉందని ప్రకటిస్తున్న భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నాయకులు, అభ్యర్థులు తీవ్ర ఆందోళనకు దిగారు.

### పోలీసుల నిర్బంధం ప్రజాస్వామ్యానికి అడ్డుకట్ట?

ప్రమాణ స్వీకారానికి హాజరయ్యేందుకు వస్తున్న అభ్యర్థులను పోలీసులు అడ్డుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ కార్యాలయం పరిసరాల్లో భారీగా పోలీసులు మోహరించడం, నాయకులను ముందుగానే హౌస్ అరెస్టులు చేయడం వంటి చర్యలు ఉద్రిక్తతను మరింత పెంచాయి. "ఇది ప్రజాస్వామ్యానికి మచ్చ" అంటూ బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.

బిఆర్ఎస్ శ్రేణులు "మెజార్టీ ఫోరం ఉన్నప్పటికీ ప్రమాణ స్వీకారం జరగకపోవడం వెనుక రాజకీయ ఒత్తిళ్లే కారణం" అని ఆరోపిస్తున్నాయి. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులను



అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు అభిప్రాయపడుతున్నారు.

### మెజార్టీ ఎవరిది?

మున్సిపాలిటీలో స్పష్టమైన మెజార్టీ తమవద్దే ఉందని బిఆర్ఎస్ వర్గాలు చెబుతుండగా, అధికార పక్షం మాత్రం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నామని స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. అయితే రెండు రోజులుగా ప్రమాణ స్వీకారం జరగకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

### రాజకీయ వేడి పెరుగుతోంది

క్యాతనపల్లి పరిణామాలు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికైన సభ్యులు స్వేచ్ఛగా హాజరై ప్రమాణ స్వీకారం చేయలేకపోవడం ఆందోళనకరమని క్యాతనపల్లి ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

బిఆర్ఎస్ శ్రేణులు ఇకపై మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టే అవకాశమున్నట్లు సమాచారం. "అధికార బలంతో ప్రజా తీర్పును అణగదొక్కలేరు" అని వారు హెచ్చరిస్తున్నారు. క్యాతనపల్లిలో నిజంగా ప్రజాస్వామ్యం ఉందా? లేక అధికార రాజకీయాల ఆధిపత్యమా? మెజార్టీ ఫోరం ఉన్నప్పటికీ ప్రమాణ స్వీకారం జరగకపోవడం వెనుక అసలు కారణాలేమిటి? ఈ ప్రశ్నలకు సమాధానం రానున్న రోజుల్లో స్పష్టమవుతుందా లేదా అన్నది చూడాలి. కానీ ప్రస్తుతం క్యాతనపల్లి రాజకీయ వాతావరణం మాత్రం ఉద్రిక్తంగానే ఉంది.

# కార్పొరేటర్ పదవి ప్రజల సేవకై

**మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి17 (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల నగర పాలక సంస్థ పాలకవర్గం కొలువుదీరడంతో నగర ప్రజల్లో కొత్త ఆశలు,నూతన ఉత్సాహం కనిపిస్తోంది.నేడు నిర్వహించిన ప్రమాణస్వీకార కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్‌గా తూముల నరేష్,15వ డివిజన్ కార్పొరేటర్‌గా చింతపండు శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఆర్డీవో వీరిఇరువురితో ప్రమాణ స్వీకారంచేయించారు. ఈసందర్భంగా స్థానిక ప్రజలు,పార్టీ నాయకులు,సామాజిక ప్రతినిధులు పాల్గొని నూతన ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్పొరేటర్లు ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.తమ డివిజన్లలో మౌలిక వసతుల అభివృద్ధి,తాగునీరు,పారిశుధ్యం,రహదారుల మెరుగుదల,వీధి దీపాల ఏర్పాటు వంటి సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తామని తెలిపారు.ప్రజల సమస్యలను నడ

# కార్పొరేటర్ పదవి ప్రజల సేవకై

**మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి17 (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల నగర పాలక సంస్థ పాలకవర్గం కొలువుదీరడంతో నగర ప్రజల్లో కొత్త ఆశలు,నూతన ఉత్సాహం కనిపిస్తోంది.నేడు నిర్వహించిన ప్రమాణస్వీకార కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్‌గా తూముల నరేష్,15వ డివిజన్ కార్పొరేటర్‌గా చింతపండు శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఆర్డీవో వీరిఇరువురితో ప్రమాణ స్వీకారంచేయించారు. ఈసందర్భంగా స్థానిక ప్రజలు,పార్టీ నాయకులు,సామాజిక ప్రతినిధులు పాల్గొని నూతన ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్పొరేటర్లు ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.తమ డివిజన్లలో మౌలిక వసతుల అభివృద్ధి,తాగునీరు,పారిశుధ్యం,రహదారుల మెరుగుదల,వీధి దీపాల ఏర్పాటు వంటి సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తామని తెలిపారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కారం అందించేందుకు కట్టుబడి ఉంటామని చెప్పారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,నగర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.కొత్త పాలకవర్గం సమిష్టిగా పనిచేస్తే మంచిర్యాల నగరం అభివృద్ధి దిశగా మరింత ముందుకు సాగుతుందని అభిప్రాయపడ్డారు.ప్రజలు కూడా కొత్త నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ,తమ ప్రాంతాల అభివృద్ధికి పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.ప్రజల ఆశలకు అనుగుణంగా నూతన కార్పొరేటర్లు పనిచేస్తే మంచిర్యాల నగరం శుభ్రమైన,సౌకర్యవంతమైన, అభివృద్ధి చెందిన నగరంగా రూపుదిద్దుకుంటుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.మొత్తానికి కొత్తగా బాధ్యతలు చేపట్టిన కార్పొరేటర్లు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా వ్యవహరిస్తూ,అభివృద్ధి పథంలో నగరాన్ని ముందుకు నడిపిస్తారని ప్రజలు అందరూ ఆశిస్తున్నారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు.

**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఐబీ లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ రావు మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ ఉద్యమం ద్వారా స్వ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడని కొనియాడారు. ఎన్నో త్యాగాలు చేసి తెలంగాణ సాధించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని వివరించారు. మాజీ సీఎం కేసీఆర్ చేపట్టిన పథకాలు నేటికీ దేశానికి ఆదర్శనీయమన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ప్రజలకు మేలు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నల్మాసు కాంతయ్య,మాజీ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, పార్టీ మండలాధ్యక్షుడు చుంచు చిన్నయ్య, మాజీ డీసీఎమ్మెస్ చైర్మన్లు కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తిప్పని లింగయ్య, కౌన్సిలర్లు పెట్టెం తిరుపతి, మైలారపు సుధాకర్, ఎగ్గడి జమున, మాజీ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి మున్సిపాలిటీలో రెండవ రోజు హై డ్రామా

క్యాతనపల్లి పురపాలక కార్యాలయానికి మంగళవారం కొత్తగా ఎన్నికైన 22 మంది కౌన్సిలర్లు, చెన్నూరు ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లు హాజరయ్యారు. ఆ వెంటనే మందమర్రి మండల తాసిల్దార్, ఎన్నికల అధికారి సతీష్ కుమార్ ఇతర అధికారుల బృందం సజావుగా కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేపించారు. ఆ తర్వాత చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కు అధికారులు సమయుక్తం అయ్యారు. చైర్మన్ ఎన్నికకు ముందు హౌస్ లో ఉన్న కౌన్సిలర్లకు ఓటింగ్ నిర్వహించినట్లు సమాచారం. ఈ క్రమంలో ఓటుకు చెయ్యెత్తిన మహిళా కౌన్సిలర్ ను మరో కౌన్సిలర్ చెయ్యి దింపే ప్రయత్నం చేసినట్లు సమాచారం. దీనితో ఇద్దరు మహిళల మధ్య గొడవ జరిగినట్లు అధికారులు వెల్లడిస్తూ నేటి ఎన్నికల కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల అధికారి సతీష్ కుమార్ మీడియాకు వెల్లడించారు.

**చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరిపించాలీ**

క్యాతనపల్లి మున్సిపాలిటీకి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరిపించాలని సిపిఐ, బీఆర్ఎస్ కౌన్సిలర్ల మున్సిపాలిటీ కార్యాలయం లోపల నుండి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తమను హౌస్ లోపల అధికారులు బంధించారని, ఈ స్థలానికి మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దీపక్ కుమార్ రావాలని పెద్ద ఎత్తున కౌన్సిలర్లు అరిచారు. తమకు మద్దతుదారులు 14 మంది సభ్యులు ఉన్నప్పటికీ ప్రభుత్వ అధికారులు ఎన్నికలు నిర్వహించడం లేదని ఆరోపించారు. కాగా వీరి మాటలను అక్కడ ఉన్న అధికారులు ఎవరు పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ వాయిదా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినట్లే అవుతుందని



పలువురు నేతలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిన్నటి నుండి మంగళవారం వరకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదాకు అధికార పార్టీ మొగ్గు చూపించి అందులో సక్సెస్ అయిందని పరిశీలకులు భావిస్తున్నారు.

**శాంతి భద్రతల కొరకు 700 మంది పోలీసు సిబ్బంది**

మంచిర్యాల జిల్లాలో క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నిక హాట్ టాపిక్ గా మారింది అని చెప్పవచ్చు. సజావుగా ఎన్నికలు జరిపించాలని కోరుతూ సోమవారం చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నేతలు రామగుండం సిపి అంబార్ కిషోర్ ఝాకు వినతిపత్రం సమర్పించారు. అందులో భాగంగా మంగళవారం మంచిర్యాల డిసిపి భాస్కర్, పలువురు ఏసీపీలు, సీఐ లు, ఎస్సైలు, ఇతర విభాగాల పోలీసులు దాదాపు 700 మంది పోలీస్ సిబ్బందిని శాంతిభద్రతల కొరకు మోహరించారు. దీనితో క్యాతనపల్లి మున్సిపాలిటీ అంతా పోలీసు లాఠీ, బూట్ల బూట్ల చప్పుళ్లతో దద్దరిల్లింది. ఎటు చూసినా పోలీసుల పికెటింగ్ లు కనబడ్డాయి. అంతకుముందు పట్టణంలో పోలీస్ ఫికెటింగ్ నిర్వహించారు.

# ప్రతి గ్రామస్తుడు బాధ్యతగా ముందుకు వస్తేనే సోనాపూర్ ఆదర్శ గ్రామం

**సోనాపూర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దగలం:ఉప సర్పంచ్ భీంరావు**

**ఆసిఫాబాద్:ఫిబ్రవరి 17,(ప్రజాజ్యోతి):** వాంకిడి మండలంలోని సోనాపూర్ గ్రామంలో గ్రామాభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఉప సర్పంచ్ భీంరావు నాయకత్వంలో పంచాయతీ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులు గ్రామ ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయి. గ్రామంలోని ప్రతి వాడలో సమస్యలను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు.గ్రామంలోని అంతర్గత రహదారులు దెబ్బతిన్న ప్రాంతాల్లో మరమ్మతులు చేపట్టడంతో పాటు, కొత్త సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. వర్షాకాలంలో మురుగునీరు నిల్వ కాకుండా కాలువల విస్తరణ, శుభ్రపరిచే పనులు చేపట్టడం వల్ల గ్రామంలో పరిశుభ్రత మెరుగుపడిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. చెత్త నిర్వహణ కోసం ప్రత్యేకంగా కార్మికులను నియమించి, ప్రతి రోజు చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకున్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి బోర్‌వెల్‌ల మరమ్మతులు, కొత్త మోటార్ల ఏర్పాటు, పైపులైన్ల సరిదిద్దే పనులు కొనసాగుతున్నాయి. అవసరమైతే కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు ఉప సర్పంచ్ వెల్లడించారు. గ్రామంలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల మరమ్మతులు, నీటి సౌకర్యాల కల్పన వంటి పనులు చేపట్టారు. చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి సారించి, శుభ్రతా చర్యలను పర్యవేక్షిస్తున్నారు. సోనాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద కార్మికులకు పనులు కల్పిస్తూ చెరువుల పునరుద్ధరణ, రహదారి పక్కన మట్టిపనులు, చెట్ల నాటకం వంటి పనులు నిర్వహిస్తున్నారు. గ్రామంలో వందలాది



మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ మొక్కలను సంరక్షించేందుకు యువత, మహిళా సంఘాల సహకారం తీసుకుంటున్నారు. గ్రామ సభలను నియమితంగా నిర్వహిస్తూ, ప్రజల అభిప్రాయాలను వినడం, ఖర్చుల వివరాలను వెల్లడించడం ద్వారా పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపికలో న్యాయం పాటించాలని, అర్హులైన వారికి ప్రయోజనాలు చేరేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు.యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు క్రీడా సామగ్రి అందించడం, గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి చర్యలు కూడా కొనసాగుతున్నాయి. మహిళా సంఘాల సాధికారత కోసం స్వయం ఉపాధి అవకాశాలపై చర్చలు జరిపి, బ్యాంకుల ద్వారా రుణాల సౌకర్యాలపై అవగాహన కల్పిస్తున్నారు.గ్రామ అభివృద్ధి అనేది ఒక్కరితో సాధ్యంకాదు. ప్రతి గ్రామస్తుడు బాధ్యతగా ముందుకు వస్తేనే సోనాపూర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దగలం" అని ఉప సర్పంచ్ భీంరావు పేర్కొన్నారు. గ్రామ ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, సోనాపూర్‌ను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపే దిశగా కృషి కొనసాగుతుందని ఆకాంక్షించారు.



# దండేపల్లి మండల కేంద్రంలో కేసీఆర్ జన్మదిన సంబరాలు

**దండేపల్లి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బి.ఆర్.ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని దండేపల్లి మండల కేంద్రంలో మంగళవారం పార్టీ శ్రేణులు సంబరాలు అంబరాన్నంటాయి. స్థానిక చౌరస్తా వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ కేక్‌ను కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు.తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ చేసిన పోరాటం, ముఖ్యమంత్రిగా అందించిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుకున్నాయని ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండలం బిఆరెస్ అధ్యక్షుడు శ్రీనివాస్,మాజీ ఎంపీపీ రాయమల్లు,అనిల్, లింగన్న,అజయ్ తో వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా ఇంచార్జ్‌గా నియామకం

**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 17 ప్రజా జ్యోతి:** కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అనుబంధ సంస్థ అయిన రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా ఇంచార్జ్‌గా తనను నియమించినందుకు నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆత్రం సుగుణక్క ఆశీస్సులతో జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా తనపై ఉంచిన నమ్మకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే అవకాశం కల్పించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. మహిళలకు ప్రాధాన్యతనిస్తూ, బడుగు బలహీన వర్గాలు, పేద ప్రజలకు అండగా నిలిచే పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అప్పగించిన బాధ్యతను కర్తవ్యంగా స్వీకరించి ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. పార్టీ అభివృద్ధి కోసం నిబద్ధతతో పని చేస్తానని మరోసారి స్పష్టం చేశారు.

# వివాహిత ఆత్మహత్య..



**మందమర్రి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి ):** మందమర్రి పట్టణ కేంద్రంలోని విద్యానగర్ లో వివాహిత ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బెల్లంపల్లి మండలం అకేనపల్లి గ్రామానికి చెందిన బంగారి పావని 25 ఆరు సంవత్సరాల క్రితం సతీష్ అని వ్యక్తితో వివాహం జరిగిందని దంపతుల మధ్య గొడవలు ఉన్నట్లు తెలిపారు. పావని తన ఇద్దరు పిల్లలతో కొంతకాలంగా తల్లి వద్ద బెల్లంపల్లి మండలంలో ఉన్నట్లు తెలిపారు. మందమర్రికి చెందిన ఠాకూర్ సంగ్రామ్ సింగ్ అనే వ్యక్తి పరిచయంతో రెండు వారాలుగా విద్యనగర్ లో ఓ ఇల్లు అద్దెకు తీసుకుని ఉన్నట్లు మంగళవారం ఉదయం ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో పావని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతురాలి తల్లి తోకల ముత్తెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సాత్నాల మండల కేంద్రంలో సేవాలాల్ జయంతి వేడుకలు

**అదిలాబాద్ టౌన్,ఫిబ్రవరి 17 ( ప్రజా జ్యోతి )** లంబాడ సామాజిక ఆరాధ్య దైవమైన సేవలాల్ జయంతిని లంబాడ మహిళలు వారి ఆచరణ దుస్తువులతో అదిలాబాద్ జిల్లా లో నూతనంగా ఏర్పడిన సాత్నాల మండల కేంద్రంలో 287 సేవలాల్ జయంతి ఉత్సవాలను కొత్తగా ఏర్పడిన సేవలాల్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజు , కొత్తగా ఏర్పడిన సాత్నాలా మండల సేవలాల్ కమిటీ అధ్యక్షులు జాదవ్ రోహిదాస్, ఉపాధ్యక్షుడు రాథోడ్ రోహిదాస్, జాదవ్ గోవింద్ జనరల్ సెక్రెటరీ, రాథోడ్ దినేష్ కోశాధికారి, సెక్రటరీ రాథోడ్ వాలు మరియు సాత్నాల మండల బీజేపీ ఇన్చార్జి పోతురాజు రమేష్, దళిత



మోర్చా అధ్యక్షులు అస్తక్ సుభాష్, సాత్నాల మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు కుంచాల మహేందర్, మంగుర్ల సర్పంచ్ లక్ష్మణ్, జంబూల్ దారి సర్పంచ్ గంగారాం, జాదవ్ కాలురామ్ వివిధ గ్రామాల సర్పంచులు అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన సేవలల్ భక్తులు హాజరై విజయవంతం చేసారు.

## డి డి ఐ ఐ ఆక్సెంచర్ లో శిక్షణ పూర్తి

**లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి):** లక్ష్మణ చాంద మండలంలోని పొట్ట పల్లి గ్రామంలో మంగళవారం రోజున ఈ డి ఐ ఆక్సెంచర్ ఆధ్వర్యంలో 26 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికేట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీమతి రాధా రాథోడ్ ఎంపీడీవో శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికేట్‌లను అందజేశారు. ఆమె మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాల్లో యువత మరియు మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉందని ఇలాంటి కార్యక్రమాలు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించి ఆర్థిక స్వావలంబన సాధించేందుకు దోహదపడతాయని తెలిపారు. వీరు నేర్చుకున్న నైపుణ్యాలను



ప్రయోగకంగా వినియోగించుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ నసీరుద్దీన్, పంచాయతీ కార్యదర్శి, ప్రియాంక, గ్రామ సర్పంచ్ ముకేష్, ఉప సర్పంచ్ రవీందర్ ఈ డి ఐ ఐ మాస్టర్ ట్రైనర్ అలేఖ్య ప్రోగ్రాం కోఆర్డినేటర్ రవి మరియు మహిళలు పాల్గొన్నారు.

# మతతత్వ బిజెపికి షాక్ ఇచ్చాం

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కి మద్దతిచ్చిన కౌన్సిల్ సభ్యులకు ఆదిలాబాద్ డీసీసి అధ్యక్షు లు డా నరేష్ జాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. సెక్యు లర్ పార్టీల మద్దతుతో మున్సి పల్ పీఠం గెలుచుకున్నామని, మతోన్మాద పార్టీకి షాక్ ఇచ్చా మని ఆదిలాబాద్ డీసీసీ అ ధ్యక్షుడు నరేష్ జాదవ్ అన్నా రు. మంగళవారం పట్టణంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో డీసీసీ కార్యాలయం నుం డి ప్రారంభమైన ర్యాలీ పట్ట ణంలోని పలు ప్రధాన కూడళ్ల గుండా కొనసాగింది. పెద్ద ఎ త్తున హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అ భిమానుల జై కాంగ్రెస్ నినాదా లతో ర్యాలీ ఆసాంతం దద్దరి ల్లింది. ఈ ర్యాలీలో ప్ర ధాన కూడళ్ళ గుండా కొనసాగుతూ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ జెండా లు ఊపుతూ ఉత్సాహంగా ముందుకు సాగారు. ఈ సంద ర్భంగా డా నరేష్ జాదవ్ మా ట్లాడుతూ బండారి అనూష – సతీష్ ని చైర్ పర్సన్ గా గెలవ డానికి సహకరించిన సెక్యూల ర్ పార్టీలకు స్వతంత్ర అభ్యర్థు లకు కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి రాముని పేరు చెప్పి,మ తం పేరు చెప్పి ఓట్ల అడగడం తప్పితే అభివృద్ధి పేరు చెప్పి అడగలేదని,కాని కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చూపి ఓట్లు అ డిగిందని తెలిపారు. సామాజి క న్యాయం గురించి బిజెపికి మాట్లాడే హక్కు లేదని, తెలం గాణలో గెలిచిన మున్సిపల్ చైర్మన్ పీఠాలలో 56% బీసీల కు, మహిళలకు 80% మంది ని చైర్మన్ లు గా చేసింది అని తెలిపారు. ఆదిలాబాద్ అభి వృద్ధి కి డీసీసీ అధ్యక్షుడిగా మున్సిపల్ చైర్ పర్సన్ అనూ ష – సతీష్ కి తన సహకారం ఎప్పుడు ఉంటుందని తెలి పారు. ఈ కార్యక్రమం లో అయన తో పాటు ఆదిలాబా ద్ నియోజకవర్గం ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి, టీపీసీసీ మాజీ జనరల్ సెక్రటరీ గంద్రత్ సుజాత, మాజీ డిసిసి సాజిత్ ఖాన్, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర జ నరల్ సెక్రెటరీ శ్రీకాంత్ రెడ్డి, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మ న్ గిమ్మ సంతోష్, ఏలేటి అ శ్విన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నూ తన కౌన్సిలర్‌లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొ న్నారు.



## మందమర్రిలో భార్య కత్తిపోటుతో భర్త మృతి.

**మందమర్రి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి ):** మందమర్రి మండలం శాంతినగర్‌లో మంగళవారం ఉదయం భార్య కత్తిపోటుతో భర్త మృతి చెందిన ఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శాంతినగర్‌కు చెందిన ఎండి మోయిన్ (42), వృత్తి డ్రైవర్, పదేళ్ల క్రితం చుక్కల అవంతి (41)ను మతాంతర వివాహం చేసుకున్నాడు. దంపతుల మధ్య గత కొంతకాలంగా డబ్బుల విషయంలో తరచూ తగాదాలు జరుగుతున్నట్లు సమాచారం. మంగళవారం ఉదయం సుమారు 5 గంటల సమయంలో వాగ్వాదం తీవ్రరూపం దాల్చగా అవంతి కత్తితో భర్త మెడపై పలుమార్లు దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. తీవ్ర రక్తస్రావంతో కుప్పకూలిన మోయిన్‌ను సమాచారం అందుకున్న ఎస్సై జి. నరేష్ ఘటన స్థలానికి చేరుకుని 108 అంబులెన్స్ సహాయంతో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తల్లి ఎండి ఫైజియా బేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## జిఎం ఎన్.రాధాకృష్ణ అధ్యక్షతన సమీక్ష సమావేశం.



**మందమర్రి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి ):** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అధ్యక్షతన మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ పర్సనల్ డిపార్ట్మెంట్ యొక్క పనులను వీలైనంత తొందరగా పూర్తిచేయాలని ఆదేశించారు. పదవీ విరమణ పొందిన లేదా మెడికల్ ఇన్వాల్యుయేషన్ అయిన ఉద్యోగుల గ్రాడ్యుటి, మెడికల్ కార్డు, సి.ఎం.పి.ఎఫ్ జవీూఖీ సెటిల్మెంట్లను వీలైనంత తొందరగా యూనిట్ లెవెల్ లో, ఏరియా లెవెల్ లో పూర్తి చేసి జవీూఖీ కార్యాలయానికి పంపించాలని అన్నారు. ఉద్యోగులకు రావాల్సిన అన్ని బెనిఫిట్స్ లను తొందరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జి.ఎల్ ప్రసాద్, డి.జీ.ఎంణ+వీ పర్సనల్ అశోక్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, అన్ని గనుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ లో కుప్టి పీడర్ మరమ్మత్తులు పూర్తి

**నేరడిగొండ ఫిబ్రవరి 17 ( ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండలం లో కుప్టి ఫీడర్ గత కొన్ని రోజుల నుండి లో వోల్టేజ్ మరియ రబీ సీజన్ లో మోటర్లకు లో వోలెట్జ్ సమస్య రాకుండా ఇ రోజు నెరేడిగొండ సబ్ స్టేషన్ లో 5 ఎం వి ఆర్ నూతన పవర్ ట్రాన్స్ పర్మర్ బిగించడం జరిగింది. ఇది వరకు ఇక్కడ 5 ఎం.వి.ఆర్ ఉండగా పోయిన ఇయర్ ఇంకో 3.5 ట్రాన్స్ పర్మర్ బిగించారు. లోడ్ పెరగడం లో వోల్టేజ్ రావడం తో దానిని తీసి ఇంకో 5 ఎం వి ఆర్ బిగించడం జరిగింది. ఇ కార్యక్రమంలో ఎస్ ఈ రాథోడ్ శేషరావ్, ఆపరేషన్ డి ఈ జాధవ్ శుభాస్, డి ఈ ఎం ఆర్ టి ప్రభాకర్, ఏ డి ఈ సబ్ డివిజన్ ఇచ్చోడ లక్ష్మణ్ నెరడిగొండ ఏ ఈ నాగేంద్ర, ప్రసాద్ రావ్, లైన్మెన్ మురళి నెరేడిగొండ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలి



**కొమురం భీం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి** ప్రత్యేక సమగ్రత సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోల్ అధికారి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, తహసిల్దార్లతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితాను ఎ, బి, సి, డి కేటగిరీలుగా మ్యాపింగ్ చేయాలని, బూత్ స్థాయి అధికారుల ఖాళీలను భర్తీ చేయాలని, బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి సమాచారం సేకరించాలని తెలిపారు. రాజకీయ పార్టీల నుండి బూత్ స్థాయి ఏజెంట్ల జాబితా సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.దల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హరిత, అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆ దిశగా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నామని, బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి ఇంటిని సందర్శించి సమాచారం సేకరిస్తున్నారని తెలిపారు.

# బొగ్గు పెన్షనర్ల పెన్షన్ పెంపు కోసం ఢిల్లీలో ధర్నా

**మంచిర్యాల , 17, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గనుల పెన్షనర్లకు అందుతున్న అతి స్వల్ప పెన్షన్‌ను పెంచాలని డిమాండ్ చేస్తూ మార్చి 30, 2026న న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఒకరోజు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అఖిల భారత బొగ్గు పెన్షనర్ల సంఘం నేతలు వెల్లడించారు. బొగ్గు గనుల పెన్షన్ పథకం1998లో తక్షణమే సవరణలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. జనవరి 18, 2026న జరిగిన సంయుక్త సమావేశంలో బొగ్గు పెన్షనర్ల పెన్షన్ పెంపు అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తమైందని, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ డిమాండ్‌పై ప్రజాస్వామ్యబద్ధ ఉద్యమాన్ని మళ్లీ ప్రారంభించాలని ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెలిపారు. అనంతరం ఫిబ్రవరి 5న జరిగిన మరో సమావేశంలో ఢిల్లీలో ధర్నా నిర్వహించేందుకు తుది నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల బొగ్గు గనుల భవిష్య నిధి చట్టం1948కు సంబంధించి సవరణ ముసాయిదాను విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నప్పటికీ, ఆ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడంలో జరుగుతున్న అనవసర ఆలస్యం పట్ల తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. ఈ జాప్యం కారణంగా వృద్ధ పెన్షనర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికే న్యూఢిల్లీ, వారణాసి, ధన్‌బాద్, రాంచి, తల్చర్, ఛింద్వారా, నాగ్‌పూర్, అసాన్సోల్, కోల్‌కతా తదితర ప్రాంతాల్లో అనేక నిరసన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ, ప్రభుత్వ హామీలు కార్యరూపం దాల్చలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2025, సెప్టెంబర్, 15న కోల్ ఇండియా ప్రధాన కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా కూడా




చారిత్రాత్మకమైనదని గుర్తు చేశారు.ఐదేశవ్యాప్తంగా 61 నుంచి 90 ఏళ్ల వయస్సు కలిగిన బోర్డు స్థాయి అధికారులు సహా వేలాది మంది బొగ్గు గనుల పదవీ విరమణ ఉద్యోగులు ఈ ధర్నాలో పాల్గొననున్నట్లు తెలిపారు. పెన్షన్ అనేది దానం కాదని, బొగ్గు పరిశ్రమ అభివృద్ధికి జీవితాంతం సేవలందించిన కార్మికుల చట్టబద్ధమైన హక్కు అని వారు స్పష్టం చేశారు. ఇకపై కూడా ప్రభుత్వం స్పందించకపోతే నిరాహార దీక్షలకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. అవసరమైతే అంతర్జాతీయ కార్మిక సంస్థలు మరియు ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంస్థల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లాల్సి వస్తుందని తెలిపారు. కాబట్టి బొగ్గు గనుల భవిష్య నిధి చట్టం1948తో పాటు బొగ్గు గనుల పెన్షన్ పథకం1998లో తక్షణమే సవరణలు చేసి, పెన్షన్‌ను గణనీయంగా పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని సంఘం కన్వీనర్ పి.కె. సింగ్ రాథోడ్ బొగ్గు పెన్షనర్ల తరపున గట్టిగా డిమాండ్ చేశారు.

# మహనీయుల విగ్రహాల ఏర్పాటు అభినందనీయం: శ్యామ్ నాయక్



**ఆసిఫాబా ద్ టౌన్ ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మండలంలోని బెల్గం గ్రామంలో ఈ నెల 19న నిర్వహించనున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణతో పాటు జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్‌ను ఆరే సంఘం ప్రతినిధులు ఆహ్వానించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్యామ్ నాయక్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఆరే సంఘం అధ్యక్షుడు బొట్టుపల్లి జై రామ్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆవిష్కరణ మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ సానుకూలంగా స్పందిస్తూ, సమాజానికి దిశానిర్దేశం చేసిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. యువతకు శివాజీ మహారాజ్ జీవిత చరిత్ర స్ఫూర్తిదాయకమని అన్నారు.



# ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాజీ డీసీసీ అధ్యక్షులకు ఆహ్వానం అందజేత

**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 17 ప్రజా జ్యోతి:** బెల్గం గ్రామంలో ఈ నెల 19న నిర్వహించనున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ మరియు జయంతి ఉత్సవాలకు మాజీ డీసీసీ అధ్యక్షులు కే. విశ్వప్రసాద్ రావును ప్రత్యేక అతిథిగా ఆహ్వానించారు. మంగళవారం ప్రసాద్ అన్న క్యాప్ కార్యాలయంలో ఆరే సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆయనను కలుసుకుని ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేయాలని కోరారు. విశ్వప్రసాద్ రావు మాట్లాడుతూ, దేశ చరిత్రలో శివాజీ మహారాజ్ సేవలు చిరస్మరణీయమని, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశభక్తి, ధైర్యసాహసాలు పెంపొందించుకోవాలని సూచించారు. అతను పేర్కొన్నట్టు, సమాజంలో ఐక్యతా భావం, దేశభక్తి పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి.

# కాగజ్‌నగర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేసిన దండే విట్టల్

**ఫిబ్రవరి 17, సిర్పూర్(టి) నియోజకవర్గం,ప్రజా జ్యోతి:** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గం లోని సిర్పూర్ కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి కృషి చేసిన ఎమ్మెల్సీ దండే విట్టల్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ, డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క శాలువాతో ఘనంగా సన్మానించారు.అదేవిధంగా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ సహీన్ సుల్తానా ను కూడా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి కృషి చేసిన పార్టీ నాయకులు,కార్యకర్తలను ఉద్దేశించి ఇకపై రానున్న రోజుల్లో కాగజ్ నగర్ మున్సీపాలిటీ ను అభివృద్ధి పథంలో తీర్చి దిద్దాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేము మీకు ఎల్లవేళలా అండగా ఉంటామని సూచించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందిన మున్సిపల్ వార్డు కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమిష్టిగా పనిచేసి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కన్ను మూసిన శతాధిక వృద్ధు రాలు, ఇంద్రవెల్లి పోరాట యో దురాలు మడావి జంగుబాయి

**సంతాపం వ్యక్తం చేసిన రాజ్ గోండ్ సేవాసమితి రాష్ట్ర అధ్య క్షుడు సోయం, సంఘాల నా యకులు**

**నేడు స్వ గ్రామం కన్నాపూర్ లో అంత్యక్రియలు**





**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి):** భూమికోసం, భుక్తి కోసం, వి ముక్తి కోసం, పోరాడి ఎందరో మంది అమరులైన ఇంద్రవెల్లి ఘటనలో గాయాలతో బతికి బయటపడ్డ శతాధిక వృద్ధు రాలు మడావి జంగుబాయి మృతి చెందారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలో 1981లో ఆదివాసి గిరి జనుల పై పోలీసులు జరిపిన కాల్పుల్లో అనేకమంది ఆదివా సి గిరిజనులు మృతి చెందా రు. అందులో నుంచి అనేక మంది ఆదివాసి గిరిజనులు తప్పించుకొని గాయాలతో బయటపడ్డారు. అందులో అ ప్పటి ఇంద్రవెల్లి మండలంమా రుమూల గ్రామం ప్రస్తుతం సిరి కొండ మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన మడావి జం గు బాయి (105) గాయాలతో బయటపడి తన స్వగ్రామంలో అప్పుడు తల దాచుకొని జీ వించింది. ఆమెకు ఇప్పటి వరకు ఎలాంటి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందలేదు. కనీసం ప్రభుత్వం వృద్ధురాలు, వీ డో పెన్షన్ లాంటివి కూడా లభించలేదు. ఎన్నో వినతి పత్రాలు దరఖా స్తులు సమర్పించినప్పటికీ ఆమెకు ప్రభుత్వం కనిక రించ లేకపోయింది. ఆమెకున్న ఒకే ఒక కుమారుడు గత లోనే 15 సంవత్సరాల క్రితం చని పోవ డంతో కోడలు, కుమారుడి పిల్లలు (మనుమలు) వద్ద ని వశిస్తున్న ఈ శతాధిక వృద్ధు రాలు జంగుబాయి అ నారో గ్యంతో మంగళవారం తెల్ల వా రుజామున కన్ను మూశారు. జల్, జంగల్, జమీన్ కోసం ఇంద్రవెల్లిలో వేలాది మంది ఆ దివాసి గిరిజనులు 1981 ఎప్రిల్ 20 న సమావేశమై ని నదిస్తున్న తరుణంలో ఒక్క సా రిగా పోలీసులు విరుచు కుపడి విచ్చలవిడి గా కాల్పు లు జరిపారు. ఈ కాల్పుల్లో ఎందరో మంది గాయాలతో బ యటపడగా వందలాదిమంది అక్కడే మృతి చెందారు. ఈ పోరాటంలో జంగుబాయి పో లీసుల కాల్పుల నుంచి త ప్పించుకున్న వారిలో ఒకరు. ఈ మెకు కుడి చేతికి పోలీసు తూటాలు తగిలాయి. అయి నప్పటికీ ఆమె బయటి కి పొ క్కకుండా నాటు వైద్యం తో ఆ గాయాన్ని నయం చేసు కుంది. అప్పటి నుంచి ఆమె ఒక చే తు పనిచేయక పోయి నప్ప టికీ ఒకే ఒక చేతితో ఆమె తన నిత్య కార్యక్రమాలు కొన సాగిస్తూ ఇంతకాలం కాలం వె ళ్లదీ సింది. గతంలో పలు మా ర్లు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ గా దివ్య దేవరాజన్ కొన సాగి న సమయంలో పలుసార్లు ఆ మెను కలిసి ఇంద్రవెల్లి ఘటన వివరాలు ఈమె ద్వారా తెలు సుకున్నారు. ఇంద్రవెల్లి ఘటన నుంచి తప్పించు కున్నట్లు అ ప్పటి కలెక్టర్ దివ్యాదేవరా జ న్ కు తెలియడంతో ఆమె ప్ర భుత్వం నుంచి వచ్చే పలు ర కాల సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. అంతలోనే ఆమె ఇక్కడి నుం డి బదిలీ కావడం వల్ల జంగు బాయికి ఎలాంటి సహాయ స హకారాలు అందలేదు. ఈ విషయం ఉమ్మడి జిల్లా ఇ న్చార్జిగా ఉన్న తెలంగాణ రా ష్ట్ర మంత్రి సీతక్క దృష్టికి కూ డా ఆదివాసి గిరిజనులు తీసు కుపోయారు. జంగుబాయికి అన్ని రకాల సహాయ సహ కా రాలు అందిస్తామని హామీ ఇ చ్చారు. అయినప్పటికీ ఇంత వరకు ఇంద్రవెల్లి పోరాట యో ధురాలు అయిన జంగు బా యి కి ఇంతవరకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహ కారాలు అందలేదు. గత రెండే ళ్ల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లికి వచ్చిన సంద ర్భంలో ఇచ్చిన వినతి పత్రం మేరకు ఆమెకు అన్ని విధాలా ఆదు కుంటామని హామీ ఇ చ్చారు. ఇంద్రవెల్లి మృత వీ రుల కుటుంబాలకు రేవంత్ రె డ్డి ప్రభుత్వం అందజేసిన ఆర్థి క సహాయం మాత్రమే జంగు బాయికి దక్కింది. ఇంద్రవెల్లి కాల్పుల్లో గాయాలతో బయ టపడ్డ జంగుబాయిని పార్లమెంటు సభ్యునిగా గెలు పొం దిన తరుణంలో ప్రస్తుత రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అ ధ్యక్షుడు సోయం బాపూరావు తన జేబు నుంచి పదివేల రూ పాయలు ఆర్థిక సహాయం ఆ మెకు అందజేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి ఆర్థిక సాయం ఆమెకు కానీ ఆ మె కుటుంబానికి గాని అందలే దు.

**జంగుబాయి సేవలు మరువ లేనివి**

**మాజీ ఎంపీ సోయం బాపూ రావు**

**నేడు స్వగ్రామంలో జంగుబా యి అంత్యక్రియలు**

జల్ జంగల్ జమీన్ కోసం జరి గిన పోరాటంలో జంగుబాయి పాత్ర కీలకమని ఆమె ఆదివా సి గిరిజనులకు చేసిన సేవలు మ రువలేనివని మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరా వు అన్నారు. జంగుబాయి మృతి పట్ల ఆయన తీవ్ర ది గ్భ్రాంతికి లోనయ్యారు. జం గుబాయి మృతి పట్ల ఆయన తీవ్ర విచారణ వ్యక్తం చేస్తూ సంతాపం వ్యక్తం చేశారు. కు టుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తె లియజేశా రు. ఇంద్రవెల్లి పోరా టయోధు రాలు మడావి జంగుబాయి మృతి చెందినట్లు గా తెలియ డంతో పలువురు ఆదివాసి గి రిజన సంఘాల నాయకులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఆ మె మృతి పట్ల విచారణ వ్య క్తం చేస్తూ కుటుంబ సభ్యుల కు తమ ప్రగాఢ సానుభూతి ని వ్యక్తం చేశారు. నేడు బుధ వారం సిరికొండ మండలం క న్నాపూర్ స్వ గ్రామంలో ఆమె మృతదేహానికి అంత్యక్రియ లు నిర్వహించ నున్నట్లు కు టుంబసభ్యులు, గ్రామస్తులు తెలిపారు. ఆదివాసి గిరిజను ల సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం ఆమె అంత్యక్రియలు నిర్వ హించనున్నట్లు కుటుంబ స భ్యులు చెప్పారు.



## ఎమ్మెల్యే నివాసంలో కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు

**నేరడిగొండ ఫిబ్రవరి 17( ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధకులు, తెలంగాణ జాతిపిత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు నెరడిగొండ మండల కేంద్రంలో అనిల్ జాదవ్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనిల్ జాదవ్ యువసేన అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, సర్పంచులు రవీందర్ రెడ్డి, పెంట వెంకటరమణ,శ్రీకాంత్, విజయ్, మండల శివారెడ్డి తో పాటు పిఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్, జహీర్,జి. సంతోష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## భైంసా మున్సిపాలిటీలో నూతన వైస్ చైర్మన్ ఎం.డి. ఇద్రిస్ బైగ్‌కు ఘన సన్మానం



**బాసర ఫిబ్రవరి 17: (ప్రజా జ్యోతి) :** భైంసా మున్సిపాలిటీలో తాజాగా ఎన్నికైన వైస్ చైర్మన్ ఎం.డి. ఇద్రిస్ బైగ్ సహా పలువురు కౌన్సిలర్ లను బోస్లె మోహన్ రావు పటిల్ ప్రజా ట్రస్ట్ ఘనంగా సన్మానించింది. ట్రస్ట్ చైర్మన్ భోస్లె మోహన్ రావు పటిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 24వ వార్డు అభ్యర్థి అమర్‌తో పాటు నుమాన్, ఖలీం, షబ్బీర్, ఖలీద్, హఫీజ్ ఉల్లా, ఫెరోజ్, సూర్యవంశీ విలాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లను అభినందనలు తెలియజేసి, ప్రజల ఆశయాలను నెరవేర్చేలా కృషి చేయాలని కోరారు. పట్టణంలో తాగునీరు, రహదారుల మెరుగుదల, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సమస్యలపై పురోగతి సాధించాలని కోరారు. అలాగే భవిష్యత్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల అమలు, పట్టణ సౌకర్యాల విస్తరణపై సమగ్రంగా చర్చించి, అన్ని వర్గాల సమన్వయంతో ముందుకు సాగాలని అయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ ఎం.డి. ఇద్రిస్ బైగ్ మాట్లాడుతూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా సేవలు అందిస్తామని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి కట్టుబడి ఉంటామని తెలిపారు. పట్టణ అభివృద్ధి కోసం అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముధోల్ మాజీ ఎంపిపి సుభాష్ పటేల్ జాదవ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



# బాసరలో ఘనంగా బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలు.



**బాసర ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** బాసర: భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కెసిఆర్) 72 వ పుట్టినరోజు వేడుకలు బాసరలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను పండుగలా జరిపారు. ఈ సందర్భంగా బాసర సరస్వతి అమ్మవారి ఆలయంలో కెసిఆర్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్ర అభివృద్ధిలో ఆయన పాత్ర ఇలాగే కొనసాగాలని నాయకులు ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా పలు సేవా కార్యక్రమాలను కూడా చేపట్టారు. పేదలకు అన్నదానం చేయడం మరియు పండ్ల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు మరియు అపర భగీరథుడు అయిన కెసిఆర్ గారి నాయకత్వం పట్ల కార్యకర్తలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బాసర మాజీ ఉపసర్పంచ్ లాల్ మియా సీనియర్ నాయకులు శ్రీనివాస్ పోశెట్టి గంగాధర్ మోహిజ్ సాయి కృష్ణ సాయి ప్రసాద్ రాజు రవి పిరాజి సాయినాథ్ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు...

# రాజీవ్ గాంధీ పంచాయతీ రా జ్ సంఘటన్ ఆసిఫాబాద్ జి ల్లా ఇంచార్జ్ గా కోవ ఇందిర ని యామకం

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి):** రాజీవ్ గాంధీ పంచాయతీ రా జ్ సంఘటన్ కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఇంచార్జ్ గా కోవ ఇందిర నియ మితుల య్యారు. ఈ సందర్భంగా డీసీ సీ కార్యాలయంలో డీసీసీ అ ధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క శాలువాతో సత్కరించి అభి నందించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ కోవ ఇందిరకు రాజీవ్ గాంధీ పం చాయతీ రాజ్ సంఘటన్ జి ల్లా ఇంచార్జ్గా బాధ్యతలు రా వడం అభినంద నీయమని అ న్నారు. పార్టీ పట్ల నిబద్ధతతో, క్రమశిక్షణతో పని చేస్తూ గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మ రింత బలోపేతం చేయాలని సూచించారు. మహిళలకు పా ర్టీ ఇచ్చే ప్రాధాన్యతకు ఇది ని దర్శనమని పేర్కొన్నారు. అ నంతరం కోవ ఇందిర మాట్లా డుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా ఇంచార్జ్గా నియమించి నందుకు హృదయపూర్వక ధ న్యవాదాలు తెలిపారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ క్క ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ కోసం సేవ చేసే అవకాశం రా వడం తనకు గౌరవంగా భావి స్తున్నట్లు చెప్పారు. సుగుణక్క నాయక త్వంలో మహిళలకు ప్రాధాన్యతనిస్తూ, బడుగు బ లహీన వర్గాలు, పేద ప్రజలకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తానని తెలిపారు. ఈ కార్య క్రమంలో సిడాం తిరుపతి, స





ర్పంచ్ కనక ప్రతిభ, మాజీ స ర్పంచ్ కొట్నాక్ గణపతి, సునీ ల్ జాదవ్, మాజీ ఎంపీటీసీ అ జ్జులాల, రహీమ్, కోటేశ్వర్, అ జీమ్, సఫిక్, ముబారక్, అ బ్బు, కిరణ్, మజర్ తదితరు లు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా సవరణ మ్యా పింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**ఆదిలాబాద్ బ్యూరో,ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి):** ఓటర్ల జాబితా సవరణ, మ్యా పింగ్ ప్రక్రియను అత్యంత పక డ్బందీగా నిర్వహించాలని రా ష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారుల ను ఆదేశించారు. మంగళ వా రం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహిం చిన వీడియో కాన్ఫరెన్స్ లో జి ల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరె న్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అధికారులతో కలి సి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ, మ్యాపింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బం దీగా నిర్వహించాలని ఆదేశిం చారు. క్షేత్రస్థాయిలో ఎలక్టోర ల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు, జిల్లా ఎన్నికల అధికారులు సమ న్వయంతో పనిచేస్తూ, అర్హులై న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకో వాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓట ర్ల మ్యాపింగ్ ప్రక్రియను గడు వులోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫ రెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్యా మలాదేవి, ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్, ఎన్నికల విభా గం, సంబంధిత శాఖల అధి కారులు, సిబ్బంది పాల్గొన్నా రు.





## రబీంద్ర పాఠశాలను సందర్శించిన జిల్లా మానిటరింగ్ బృందం

**బాసర ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** ముధోల్ పదవ తరగతి ఇంటర్నల్ మార్కుల పరిశీలనలో భాగంగా జిల్లా మానిటరింగ్ బృందం రబీంద్ర పాఠశాలను సందర్శించింది. ఈ సందర్భంగా పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థుల రికార్డులను బృందం సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి సబ్జెక్టుకు సంబంధించిన రికార్డులపై సమగ్రంగా పరిశీలన జరిపి, ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. బోధన విధానాలు, రికార్డు నిర్వహణలో మరింత మెరుగుదలకు దారితీసే మార్గదర్శకాలు కూడా సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సాయినాథ్ మాట్లాడుతూ, పీజీహెచ్ఎం శ్రీమతి గీతా ఆధ్వర్యంలో యోగేష్ దేశాయ్, రవీందర్‌తో కూడిన మానిటరింగ్ బృందం పాఠశాలను సందర్శించడం ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. విద్యార్థుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఉపాధ్యాయులకు ఇచ్చిన సూచనలు పాఠశాల అభివృద్ధికి తోడ్పడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ముధోల్ మండలం ఏడబిడ్ గ్రామంలో ఉపాధి హామీ పనులపై అవగాహన

**బాసర, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** ముధోల్ మండలం ఏడబిడ్ గ్రామంలో మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు నిర్వహిస్తున్న కూలీలతో ఏపీవో శిరీష సమావేశమై పలు సూచనలు చేశారు. గ్రామంలో జరుగుతున్న ఇంకుడు గుంతలు, పిడరీ ఛానల్ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని కూలీలను ఆదేశించారు. పని ప్రమాణాలు పాటించకుండా తక్కువగా పని చేసినట్లయితే తగినంత చెల్లింపు (తొక్క పేమెంట్) మాత్రమే అందుతుందని హెచ్చరించారు. ప్రతి రోజు పనికి వచ్చేటప్పుడు ఉదయం ఫోటో తీసుకోవాలని, నాలుగు గంటల పని అనంతరం ఇంటికి వెళ్లే సమయంలో మరోసారి ఫోటో తీసుకోవాలని కూలీలకు వివరించారు. పథకం కింద పనులు సమయానికి, నాణ్యతతో పూర్తిచేస్తేనే పూర్తి వేతనాలు అందుతాయని, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి. రామచంద్ర రెడ్డి, టి.ఏ, ఎఫ్.ఏ మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు



# నిర్మల్ బల్దియాలో అక్రమాల కు ఇక చెక్ జరిగేనా....

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి):** నిర్మల్ బల్దియాలో ఇటీవల కా లంలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నా యి. భూ కబ్జాలు రోడ్ల అక్రమా లు తదితర అక్రమాలు ఎన్నో జరిగాయి. వాటిని పట్టించు కునే నాథుడే కరువయ్యాడు. కొత్త పాలకవర్గం పై స్థానిక ప్ర జలు ఎన్నో ఆశలు పెట్టుకు న్నారు. నిర్మల్ మున్సిపాలిటీ లో జరుగుతున్న అక్రమాలకు చెక్ పెడుతారన్న ఆశాభావా న్ని వ్యక్తం చేస్తున్నారు. దీర్ఘ కా లంగా బల్దియాలకు పాలక వ ర్గాలు లేకపోవడం వల్ల సిబ్బం ది ఆడిందే ఆట పాడిందే పా టగా మారింది. పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్ప డుతూ ఇష్టారాజ్యంగా వ్యవ హరించారు. అధికారుల అం డ తోనే పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు మునిసిపాలిటీకి చెందిన భూములు ఆక్రమన కు గురయ్యాయని ఆరోపణ లు పెద్ద ఎత్తున వినిపిస్తున్నా యి. అంతేకాకుండా మునిసి పాలిటీకి చెల్లించాల్సిన రా యల్టీలను అనేకమంది అక్ర మార్కులు ఎగ్గొడుతున్నట్లు తె లుస్తోంది. అధికారుల అండ దండలతో అనేకమంది బడ వ్యాపారులు గృహ నిర్మాణాల పేరిట అనుమతులు తీసుకొ ని పెద్ద ఎత్తున వ్యాపార స ముదాయాలు నిర్మిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వీటిపై స్వయానా ఫిర్యాదులు అంది నా కూడా ఏ మాత్రం పట్టించు కోవడం లే దనే ఆరోపణలు గీ ప్పుమం టున్నాయి. ఇటీ వల నిర్మల్ పట్టణంలోని ద్యా గవాడ కాలనీలో ఓ వ్యాపారి గృహ నిర్మాణం పేరుతో అను మతులు తీసుకొని అతితక్కు వ రుసుము చెల్లించి పెద్ద ఎ త్తున వ్యాపార సముదా యా. న్ని ని ర్మిస్తున్నారని స్వయానా ఆ కా ఏలనీవాసులు ఫిర్యాదు లు చేసినా అధికారులు ఏ మాత్ర స్పందించడం లేదని వారు ఆరోపించారు. నిర్మల్ మున్సిపాలిటీ కార్యా లయం లో ఓ సీనియర్ అధి కారి ఈ అవినీతి అక్రమాలకు చక్ర తిప్పుతున్నాడని ఆరోప ణలు ఉన్నాయి.

## ఆదిలాబాద్ మున్సిపల్ నూ తన చైర్ పర్సన్ ను సన్మానిం చిన డీసీసీ అధ్యక్షుడు డా నరేష్ జాదవ్

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన బండా రి అనుషా – సతీష్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న త ర్వాత తొలి సారి ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు నరేష్ జాద వ్ ని మర్యాద పూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా వా రిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అందరినీ కలుపుకొని పోయి ఆదిలాబాద్ అభివృద్ధి కి కృషి చేయాలని, ఆదిలాబా ద్ పట్టణాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దాలని తెలిపారు. ఆది లాబాద్ అభివృద్ధి కోసం తన సహకారం ఎప్పుడూ ఉంటుం దని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కిసాన్ కాంగ్రె స్ జిల్లా అధ్యక్షులు బూర్గుల మల్లేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు లు ప్రఫుల్ రెడ్డి, చంద్రశేఖర్, తొడసం దౌలత్ రావు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పా ల్గొన్నారు.



## మార్చి 31 వరకు పత్తి కొనుగో లు చేయాలి

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి):** మార్చ్ 31 వరకు పత్తి పంట కొనుగోలు చెయ్యాలని మాజీ మంత్రి, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న డిమాండ్ చేశారు. మంగళ వారం బి ఆర్ స్ పార్టీ ఆధ్వ ర్యంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షాని కలిసి పత్తి కొనుగోళ్లపై వినతిపత్రం అందజేశారు. దీ నికి కలేక్టర్ సానుకూలంగా స్పందించారు. అనంతరం జో గు రామన్న మాట్లాడుతూ ప త్తి పంట కొను గోళ కై సిసిఐ ను అందుబాటులో ఉంచి రై తులు మోసపోకుండా చూడా లన్నారు. అధిక వర్షాలతో నష్ట పోయిన రైతులు తేమ అధికం గా ఉండడం లో పొలాల్లోలో పత్తి 3.4 క్వింటాలు వచ్చింద న్నారు. రైతాంగానికి అండగా ప్రభుత్వం నిలబడాలని డి మాండ్ చేశారు. స్థానిక ఎంపీ, ఏమ్మెల్యే సైతం రైతుల పక్షాన కేంద్రం తో కొనుగులపై డిమాం డ్ పెంచాలన్నారు. అలాగే మొక్కజొన్న, జొన్న, కందులు కొనుగోలు చెయ్యాల్సిన బా ధ్యత కూడా ప్రభుత్వం పై ఉం దన్నారు. లేని ఏడల రైతుల పక్షాన ధర్నాలు, ఆందోళనకు దిగుతామణి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకు లు ఇజ్జగిరి నారాయణ, గంద్ర త్ రమేష్, మెట్టు ప్రహ్లాద్, సే వ్వా జేగదీష్, రాజన్న, పందిరి భూమన్న, బట్టు సతీష్, తది తరులు పాల్గొన్నారు.

## భారత సైన్యంలో అగ్నివీర్ కొలువులు

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి):** దేశసేవ చేయాలనుకునే యు వతకు భారత సైన్యంలో చేరేం దుకు అగ్నివీర్ నియామకాలు మంచి అవకాశమని జిల్లా కలె క్టర్ రాజర్షి షా తెలిపారు. 202 7 రిక్రూట్‌మెంట్ సంవత్సరాని కి సంబంధించి అన్ని విభాగా ల్లో అగ్నివీర్ పోస్టుల భర్తీకి ఆ ర్మీ నోటిఫికేషన్ విడుదలైంద న్నారు. ఈ నేపథ్యంలో అర్హులై న యువతీ యువకులు దర ఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. ఆన్‌లైన్ ద్వారా మాత్ర మే దరఖాస్తులు స్వీకరిస్తారని, ఆసక్తి గల అభ్యర్థులు అధికా రిక వెబ్‌సైట్ ఞఞఞ.యశీఱఅఱఅఎఱఖుఱఅ-ఖతీఎఎ.అఱఎ.ఱఅ లో నమోదు చేసుకోవాల న్నారు. దరఖాస్తుల స్వీకరణ ఫిబ్రవరి 13, నుండి ఏప్రిల్ 01, 2026 వరకు కొనసాగుతుం దని తెలిపారు. ఈ అవకాశా న్ని యువత సద్వినియోగం చే సుకోవాలని కలెక్టర్ కోరారు. మరిన్ని వివరాల కోసం అధి కారిక వెబ్‌సైట్‌ను సందర్శిం చాలని సూచించారు.






## నర్సరీ, ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన ఎంపీడీవో బి రమాకాంత్

**ఖానాపూర్ ఫిబ్రవరి 17( ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని పలు గ్రామపంచాయతీ గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లతోపాటు నరసరీలను పరిశీలించినట్లు ఎంపీడీవో బి రామకాంత్ తెలిపారు ఈ మేరకు మంగళవారం ఎంపీ ఓ రత్నాకర్ రావు తో కలిసి ఆయా పంచాయతీ కార్యదర్శులు పాత తర్లపాడు కొత్త కర్లపాడు అడవి సారంగాపూర్ సత్తనపల్లి గ్రామాల్లోని ఇందిరమ్మ ఇండ్లను పూర్తిగా పరిశీలించి ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా వెళ్లి అడిగి తెలుసుకుందామని ప్రభాకర్ అన్నారు సత్తనపల్లిలో ఇంటి నిర్మాణంతోపాటు గృహప్రవేశానికి సిద్ధమైన ఇల్లును చూసి సంతృప్తి చెందామని ఇందులో సర్పంచ్ సీర్లవిజయ్ ఆనందబాబు లున్నారు

## కెసిఆర్ జన్మదిన వేడుకల్లో తెలంగాణ ఉద్యమకారుడు - కిరణ్ రెడ్డి



**నేరడిగొండ ఫిబ్రవరి 17 ( ప్రజాజ్యోతి ):** నేరడిగొండ మండలం లోని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసం లో, కుమారి గ్రామానికి చెందిన తెలంగాణా ఉద్యమ కారుడు కుంట కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో, కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఆనాటి ఉద్యమ జ్ఞాపాకాలను నెమరు వేసుకున్నారు, కెసిఆర్ ని ఉద్దేశించి మాట్లాడుతూ, తెలంగాణా జాతిపిత అని, కారణజన్ముడు అని, ప్రాణాన్ని పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన నాయకుడని కొనియాడారు, ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని అన్నారు, తెలంగాణా రైతంగము కెసిఆర్ పాలన కోసం ఎదురు చూస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ప్రభంజనం సృష్టిస్తామని, స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని మంత్రి పదవి లో కూచో బెడతామణి ప్రతిన బూనారు, అనిల్ జాదవ్ నాయకత్వం లో బోథ్ నియోజకవర్గాన్ని సస్యసామలం చేసి మరింత ముందుకు తీసుకెళ్తామని అన్నారు.

## జోగు రామన్న గృహనిర్బంధం



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి) :** కాగజ్ నగర్ మున్సిపల్ చైర్మ న్ కార్యవర్గం ఎన్నిక విషయం లో కాంగ్రెస్ పార్టీ తన ఇన్చార్జి లను నియమించగా బి ఆర్ ఎ స్ పార్టీ కూడా జోగు రామన్న ని ఇన్చార్జి గా నియ మించిం ది. మున్సిపల్ చైర్మన్, వైస్ చై ర్మన్ ఎన్నికల నేపథ్యంలో జో గు రామన్న మంగళవారం కా గజ్ నగర్ వెళ్ళిన సందర్భంగా పోలీస్ అధికారులు ముంద స్తుగా పోలీసులు ఎస్ టి ఎం గెస్ట్ హౌస్ లో గృహ నిర్భంధం చేశారు. అ ప్రజా స్వామి కం అని దీనిని బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు తీ వ్రంగా ఖండించారు.